# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 72 EDITOR:CHERUKU UPENDAR, DATE : TUESDAY 18 JULY 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 77 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : మంగళవారం 18 జూలై 2023 పేజీలు : 4 వెల : 5/-

## కేసీఆర్‌పై పోలీసులకు ఫిర్యాదు

ఖమ్మం - ప్రభాత సూర్యుడు



ఇచ్చినహామీలు నెరవేర్చలేకపోయారంటూ సీఎం కేసీఆర్ పై ఎమ్మెల్యే పొదెం వీరయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. భద్రాచలం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఆయన.. రాష్ట్ర ముఖ్యమంత్రి పైనే ఫిర్యాదు చేయడం గమనార్హం. గతేడాది జులై 17వ తేదీన సీఎం కేసీఆర్ భద్రాచలంలో పర్యటించారు. గోదావరి

మిగతా 2లో...

### రంగంలోకి సోనియా...

## ప్రతిపక్ష సమావేశానికి మమత హాజరు



బెంగళూరు- ప్రభాత సూర్యుడు

అసలే పోటాపోటీగా అధికార, ప్రతిపక్ష కూటములు సమావేశాలు ఏర్పాటు చేశాయి. ఎవరికి వారుగా తమ బలాన్ని, ఐక్యతను చాటే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కూటమిలో ముఖ్య నేత ఎవరైనా హాజరుకాలేదంటే.. కారణమేదైనా సరే ఎన్నో అర్థాలు, అపార్థాలు, ఊహాగానాలు మొదలవుతాయి. సాకులు చూపి సమావేశానికి డుమ్మా కొట్టారని ఎద్దేవా కూడా చేస్తారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితే ప్రతిపక్ష కూటమికి ఎదురైంది.కాంగ్రెస్ పార్టీ బెంగళూరులో ఏర్పాటు చేసిన ప్రతిపక్షాల ఐక్యవేదిక సమావేశానికి మమత బెనర్జీ హాజరు కాలేనని తెలియజేశారు. కాలికి తగిలిన గాయం కారణంగానే తాను హాజరుకాలేక పోతున్నానని, అయితే తన తరపున

మిగతా 2లో...



## గులాబీలో .. అంతా తారకమంత్రం

- పార్టీని నడిపిస్తున్న రథసారథిగా కేటీఆర్
- దేశవ్యాప్తంగా అందరి దృష్టి తెలంగాణ ఎన్నికలపైనే..

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

అమెరికాలో ఉద్యోగ వదిలేసి కేసీఆర్ కుమారుడిగా తెలంగాణ ఉద్యమంలోకి ఎంట్రీ ఇచ్చారు కేటీఆర్. టీఆర్ఎస్ లో యాక్టివ్ గా పని చేస్తూ వచ్చిన ఆయన? 2009 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా సిరిసిల్ల సీటు నుంచి పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కల్వకుంట్ల తారకరామరావు.... సింపుల్ గా కేటీఆర్ గా అందరికీ సుపరిచతమే..! 2009 ముందువరకు కూడా... పెద్దగా ఆయన ఎవరో తెలియదు. కేసీఆర్ కుమారుడిగా రాజకీయ రంగం ప్రవేశం చేసినప్పటికీ? గులాబీ పార్టీ వరకు ఓ గుర్తింపు మాత్రమే ఉండేది...! అనూహ్యంగా ప్రత్యక్షంగా రాజకీయాల్లో వచ్చేసిన కేటీఆర్... 2009 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా పోటీ చేశారు. స్వల్ప మెజార్టీ బయటపడ్డారు...! కానీ మలిదశ ఉద్యమం తర్వాత.... సీన్ కంప్లీట్ గా మారిపోయింది. కేటీఆర్ దూకుడు పెంచారు. తనకంటూ సొంత ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్నారు. అంచెలంచలుగా ఎదుగుతూ వచ్చిన ఆయన... పార్టీపై తనదైన ముద్రవేశారు. ప్రస్తుతం పార్టీని నడిపిస్తున్న రథసారథిగా మారిపోయారు. ఇక పార్టీలో చూస్తే ప్రతి నేత కూడా... 'తారకమంత్రం' జపిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కేటీఆర్... ఈ ఏడాది జరగబోయే ఎన్నికలకు కూడా సిద్ధం కాబోతున్నారు.కేసీఆర్ దంపతులకు 1976,

మిగతా 2లో...

## రాహుల్ గాంధీపై కేటీఆర్ వ్యాఖ్యలు అర్థరహితం



ఖమ్మం - ప్రభాత సూర్యుడు

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యాలు అర్థరహితమని టీపీసీసీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పై విమర్శలు చేసే స్థాయి కేటీఆర్ కు లేదు. రాహుల్ గాంధీ

మిగతా 2లో...

### లండన్లో సంప్రదాయ పద్ధతిలో

## కిషన్‌రెడ్డికి ఘనస్వాగతం

- అట్టహాసంగా 'మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ యూకే విభాగం
- తొమ్మిదేళ్లలో మోదీ సర్కారు చేసిన కార్యక్రమాలను వివరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

లండన్ - ప్రభాత సూర్యుడు



న్యూయార్క్ పర్యటన ముగించుకుని లండన్ హీత్రో ఎయిర్పోర్టుకు చేరుకున్న కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ - యూకే విభాగం ఆధ్వర్యంలో విమానాశ్రయంలో సంప్రదాయ పద్ధతిలో స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఢోల్ వాద్యాలు, వేద మంత్రోచ్చారణ, హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని దీపప్రజ్వలనతో కేంద్రమంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. గత 9 ఏళ్లలో నరేంద్రమోదీ సర్కారు చేపట్టిన కార్యక్రమాలను, ఈ సందర్భంగా భారతీయ సమాజంలో వచ్చిన మార్పులను వివరించారు. విదేశాల్లో ఉంటున్న భారతీయుల ఆకాంక్షలను పూర్తిచేయడం, విదేశాల్లో వారికి సరైన గౌరవం లభించేలా మోదీ

మిగతా 2లో...

## వందేభారత్ రైలులో మంటలు

### ప్రయాణికులు సురక్షితం



భోపాల్- ప్రభాత సూర్యుడు

వందేభారత్ రైలుకు పెనుప్రమాదం తప్పింది. భోపాల్ నుంచి ఢిల్లీకి వెళుతున్న వందేభారత్ రైలులో మంటలు చెలరేగిన ఘటన సోమవారం ఉదయం మధ్య ప్రదేశ్ లోని కుర్వాయి కేతోరా స్టేషన్ వద్ద జరిగింది. రాణికమలాపతి స్టేషన్ నుంచి ప్రయాణం మొదలైన తర్వాత కుర్వాయి కేతోరా స్టేషన్ వద్ద రైలులోని బ్యాటరీ బాక్స్ దగ్గరనుంచి మంటలు వ్యాపించాయి. మంటలను గుర్తించిన రైల్వే సిబ్బంది వెంటనే లోకోపైలట్కు సమాచారం

మిగతా 2లో...

## ఎక్కడికి రమ్మంటావ్ కేటీఆర్..?

### ఉచిత విద్యుత్‌పై రైతు వేదికల్లో చర్చ పెడదాం..

### రేవంత్ రెడ్డి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

'ఉచిత విద్యుత్‌ను, ప్రజల సెంటిమెంట్‌ను స్వార్థం కోసం కేసీఆర్ వాడుకోకూడదని తానా వేదికగా నేను స్పష్టంగా చెప్పాను. దాన్ని తప్పుడు ప్రచారం చేసి రాద్ధాంతం చేస్తున్నారు. ఉచిత కరెంట్ అనేది పేటెంట్ కాంగ్రెస్‌ది అయితే.. అసలు కాంగ్రెస్సే కరెంట్ ఇవ్వలేదన్నట్లుగా మాట్లాడి.. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లుగా ఇలా కేటీఆర్ ఒకటే గంతులేస్తున్నారు. మూడు గంటలు కావాలా.. మూడు పంటలు కావాలా అని రచ్చ చేస్తున్నారు. ఆరు పెగ్గులు కావాలా.. లేకుంటే ఫుల్ బాటిల్ కావాలా..? . రైతు వేదికల్లో చర్చ పెడదాం.. కేటీఆర్ ఎక్కడ చర్చ పెట్టినా సరే.. నేను కూడా వస్తాను. ఉచిత కరెంట్ ఇవ్వలేదన్నది నిరూపించాం.. ఇప్పుడు కూడా ఆ మాటకు నేను

మిగతా 2లో...

## ఏం కొనాలి... ఏం తినాలి

### మండిపోతున్న కూరగాయల ధరలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



కూరగాయల ధరలు మండిపోతున్నాయి. కిచెన్ బడ్జెట్ డబుల్ కావటంతో వినియోగదారులు చుక్కలు చూస్తున్నారు. ఇక టమాట ధరలతో పోల్చితే చికెన్ బెటర్ అన్నట్లు ఉంది తాజా పరిస్థితి. ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు! అన్నట్లు ఉంది వినియోగదారుల పరిస్థితి. గత కొద్దిరోజులుగా కూరగాయలు ధరలు భారీగా పెరిగాయి. దీంతో ప్రజలు? కూరగాయలు అంటేనే బెంబేలెత్తిపోతున్నారు. దేశవ్యాప్తంగానూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక టమాటా ధరల గురించి చెప్పే పరిస్థితే లేదు. కొండెక్కి కూర్చున్న ధరలతో.... సామాన్యులు కొనే కనిపించటం లేదు. కేజీ టమాటా ధరతో పోల్చితే....కేజీ చికెన్ వస్తుందంటే సీన్ ఎలా ఉందో సింపుల్ గా అర్థం చేసుకోవచ్చు.అన్ని రాష్ట్రాల్లో దాదాపు కేజీ టమాట ధర 150కు పైగా పలుకుతుంది. పలుచోట్ల అయితే 200 దాటిపోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో టమాటాతో కూర అంటేనే భయపడిపోతున్నారు. చేతినిండా డబ్బులతో మార్కెట్ కు వెళ్తున్న

మిగతా 2లో...

### కేసీఆర్.. నువ్వు

## ఎక్కడి నుంచి వచ్చావు?

### చంద్రబాబు దయా దక్షిణ్యాలతోనే బీఆర్ఎస్ నేతలకు రాజకీయ భిక్ష

#### మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్



జగిత్యాల- ప్రభాత సూర్యుడు

మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇటీవలి కాలంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబును జత చేస్తూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన జీవన్‌రెడ్డి.. కేటీఆర్‌పై విమర్శల వర్షం కురిపించారు. "నీ పోచారం శ్రీనివాసరెడ్డి

మిగతా 2లో...

## రాహుల్ గాంధీపై కేటీఆర్ వ్యాఖ్యలు అర్థరహితం

(మొదటి పేజీ తరువాయి)
నీ అనేముందు .. కేటీఆర్ కు వ్యవసాయం గురించి ఏం తెలుసో చెప్పాలని అన్నారు. ఒక వేలు రాహుల్ గాంధీ వైపు చూపిస్తే .. నాలుగు వెళ్ళు మీ వైపు చూపుతున్నాయని తెలుసుకోవాలి. కేటీఆర్ రాహుల్ గాంధీ పై విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయి. రాహుల్ గాందీ కి అపారమైన విషయ పరిజ్ఞానం ఉంది. భారత్ జోడో పాదయాత్రలో దేశంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. మీ ఫామ్ హౌస్ లో క్యాప్సికమ్ పంటకు కోట్లు సంపాదించా మని చెప్పిన మీరు, మరి రాష్ట్రంలో రైతులకు ఆ ఫార్ములా ఏంటి ఎందుకు చెప్పలేదు. రాహుల్ పై విమర్శలు చేసే కేటీఆర్ ఏనాడైనా పాదయాత్ర చేశాడా. మీకు అధికారం .. మంత్రి పదవి సోనియా గాంధీ పెట్టిన భిక్ష. కేసీఆర్ ఓ మాయల మరాఠీ. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ కే పేటెంట్ హక్కు ఉంది. విద్యుత్ పై బీ ఆర్ ఎస్ మాటలను ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు. వైఎస్ హయాంలో ఉచిత విద్యుత్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ కు ఉంది. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను వక్రీకరించి పబ్బం గడుపుకోవాలని కేటీఆర్ చూస్తున్నారు. నాకు ప్రచార కమిటీ కో చైర్మన్ పదవి ఇచ్చినందుకు అధిష్టానం కు రాష్ట్ర పీసీసీ,సిఎల్పీ సహా ముఖ్య నేతలకు ధన్యవాదాలు. పార్టీలో అందరినీ కలుపుకొని పనిచేస్తా. సీనియర్ల సలహా లు సూచనలతో ముందుకు వెళతా. పార్టీ ఏ గీత గీస్తే దాన్ని శిరసావహిస్తానని అన్నారు.

## ఎక్కడికి రమ్మంటావ్ కేటీఆర్..?: రేవంత్ రెడ్డి

### ఉచిత విద్యుత్‌పై రైతు వేదికల్లో చర్చ పెడదాం..

(మొదటి పేజీ తరువాయి)
కట్టుబడే ఉన్నాను. మా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు లాగ్ బుక్ తీసి నిరూపించిన తర్వాత రాష్ట్రంలో ఉన్న 3,500 సబ్ స్టేషన్లలోని లాగ్ బుక్కులను సీజ్ చేసింది. తెల్ల కాగితాలపై రాసుకునే దివాళా పరిస్థితి వచ్చిందంటే.. ప్రభుత్వం కరెంట్‌ను ఏవిధంగా అవినీతికి వాడుకుంటోందో ప్రజలకు గమనించాలి. రైతు వేదికల్లో చర్చ జరగాలని పిలుపిచ్చినావో.. సిరిసిల్లలో రైతు వేదికకు రావాలా..? సిద్ధిపేటలో చింతమడకలో మీ నాయన కేసీఆర్ పుట్టిన ఊరిలోకి రావాలా..?. సీఎం ప్రాతినిధ్యం వహించే గజ్వేల్ నియోజకవర్గంలోని రైతు వేదికకు రావాలో.. విద్యుత్ శాఖమంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రాతినిధ్యం వహించే తుంగుతర్తికి రావాలా.. లేకుంటే మంత్రి ఉండే నాగారం గ్రామానికి రావాలా..? కేటీఆర్ స్పష్టంగా చెప్పాలి. మీరు సవాల్ చేశారు.. చర్చ పెట్టమన్నారు.. చర్చకు మేం రెడీగా ఉన్నాం. 24 గంటలు పవర్ ఇస్తున్నామని మీరు చెబుతున్నారు.. ఇస్తలేరు అని మేం చెబుతున్నాం.. ఆధారాలతో సహా వస్తాం.. తేల్చుకుందాం' అని కేటీఆర్‌కు రేవంత్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందో చూడాలి మరి.

**త్రీ కాదు సింగిల్ మాత్రమే..!**

ఆదివారం నాడు మంత్రి కేటీఆర్‌కు మీడియా మీట్‌లో రేవంత్ గురించి కీలక వ్యాఖ్యలు చేస్తూ ఒకింత సవాల్ చేసిన విషయం తెలిసిందే. ఈ సవాల్‌కు స్పందిస్తూ గాంధీ భవన్‌లో ఇవాళ రేవంత్ ప్రెస్‌మీట్ పెట్టి కౌంటరిచ్చారు. '24 గంటలు కరెంట్ ఇవ్వడం లేదని నేను నిరూపిస్తాను. కేటీఆర్ ఎక్కడికి రమ్మంటే అక్కడికి నేను వస్తాను. మూడు ఫేజ్‌ల కరెంట్‌పై నియంత్రణ పాటిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. సింగిల్ ఫేజ్ మాత్రమే 24 గంటలు ఇస్తున్నారు. విద్యుత్ కొనుగోలు పేరిట దోచుకుంటున్నారు. దొంగ లెక్కలు చూపించి 8 నుంచి 9వేల కోట్లు దోచుకుంటున్నారు.. ఈ డబ్బులు ఎక్కడికెళు న్నాయ్..? దీని మీద విచారణ చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా..?. ఉచిత విద్యుత్‌ను అనుచితంగా బీఆర్ఎస్ ప్రభుత్వం వాడుకుంటోంది' అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## కేసీఆర్.. నువ్వు ఎక్కడి నుంచి వచ్చావు?

(మొదటి పేజీ తరువాయి)
చంద్రబాబు పంచన లేడా? నీ దయాకర్ రావు చంద్రబాబు పంచన లేడా? నీ తలసాని శ్రీనివాస్ యాదవ్ చంద్రబాబు పంచన లేడా?గంగుల కమలాకర్ ది ముందు టీడీపీ కాదా? బాబూ కేసీఆర్ అసలు నువ్వు ఎక్కడి నుంచి వచ్చావు? రేవంత్ రెడ్డి గురించి తెలుసుకుని మాట్లాడండి. చంద్రబాబు దయా దక్షిణ్యాలతోనే బీఆర్ఎస్ నేతలకు రాజకీయ భిక్ష. నీ మంత్రి వర్గం మొత్తం టీడీపీలోనే పుట్టింది. రాహుల్‌కు నీలాగా వాస్తవాలను వక్రీకరించడం రాదు. నువ్వా రాహుల్ గాంధీ గురించి మాట్లాడేది..? మేము ఉచిత విద్యుత్ ఇచ్చినప్పుడు నీ బతుకు దెరువు ఏంది కేటీఆర్? కాంగ్రెస్ ఆందోళనతోనే మూడు రోజులుగా 24 గంటలు ఇస్తున్నారు. ఆ సోయి మొన్నటిదాకా ఎందుకు లేదు కేటీఆర్?" అని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.

### లండన్లో సంప్రదాయ పద్ధతిలో

## కిషన్‌రెడ్డికి ఘనస్వాగతం

(మొదటి పేజీ తరువాయి)
సర్కారు తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం పలువురు యువతీ యువకులు అడిగిన ప్రశ్నలకు కిషన్ రెడ్డి సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా 'సంస్కృతి సెంటర్ ఫర్ కల్చరల్ ఎక్సెన్స్' విద్యార్థులైన యువత చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

## ఏం కొనాలి... ఏం తినాలి

(మొదటి పేజీ తరువాయి)
వినియోగదారులు...వట్టి చేతులతో వెనక్కి వచ్చేస్తున్నారు. ఉన్నంతలోనే కూరగాయలను కొనుగోలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో చూస్తే... కిలో టమాట ధర రూ.150 నుంచి రూ.200 దాకా పలుకుతుండడంతో టమాట కొనాలంటేనే సామాన్యులు బెంబేళెత్తిపోతున్నారు. దాదాపు నెల క్రితం రాష్ట్రంలో కిలో టమాట ధర రూ. 50లోపే ఉంగా ఇప్పుడు రూ.150 నుంచి రూ.200 మధ్యన అమ్ముడవుతోంది. జిల్లా కేంద్రాల్లో కంటే గ్రామాల్లోనే టమాట ధరలు అధికంగా ఉండడంతో పేద, సామాన్యులు టమాట కొనాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. టమాట ధరలే కాదు... పచ్చి మిర్చి కూడా తెగ ఘాటెక్కిపోయింది. కేజీ పచ్చి మిర్చి రూ. 140 నుంచి రూ. 160 మధ్య నడుస్తోంది. ఫలితంగా ప్రతి కూరలో కీలకమైన టమాటా, పచ్చి మిర్చి ధరలు పెరగటంతో సామాన్యులు పట్టపగలే చుక్కలు చూస్తున్నారు. టమాట ధరలు వారం, పది రోజుల్లో తగ్గుతాయని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా? ఆ దిశగా పరిస్థితులు కనిపించడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. దేశంలోని పలు చోట్ల ఎడతెరపిలేని వర్షాలు, అల్ప వర్షాల కారణంగా రానున్న రోజుల్లో టమాటా ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత మూడు వారాల నుంచి అటు రిటైల్ మార్కెట్‌లోనూ ఇటు హోల్‌సేల్ మార్కెట్లోనూ టమాటాలను అధిక ధరలకే విక్రయించారు. జూన్‌తో పోలిస్తే జులైలో టమాటా ధరలు ఏకంగా 326.13శాతానికి పైగా పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి.మొన్నటి వరకు చికెన్ ధరలు భారీగా పెరిగిన సంగతి తెలిసిందే. కేజీ ధర రూ. 350 దాటిన పరిస్థితి కనిపించింది. వర్షాలు మొదలైన తర్వాత? క్రమంగా చికెన్ ధరలు తగ్గుతున్న పరిస్థితి ఉంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు చూస్తే? ప్రస్తుతం మార్కెట్‌లో కిలో లైవ్ బర్డ్ రూ.110, కేజీ స్కిన్‌తో అయితే రూ.180- 200గా ఉంటే? స్కిన్‌లెస్ రూ.210- 220 మధ్య విక్రయిస్తున్నారు. ఇక మరికొద్దిరోజుల్లో శ్రావణ మాసం రాబోతుంది. మె?న్నటి వరకు పెళ్లిళ్ల సీజన్, ఎండాకాలంలో కోళ్లు చనిపోవటంతో ధరలు విపరీతంగా పెరిగిన సంగతి తెలిసిందే.శ్రావణం షురూ అయితే? చాలా మంది మాంసాహారం ముట్టకపోటంతో చికెన్‌కు డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. దీంతో ధరలు అమాతం తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం కూరగాయులు ధరలు ఆకాశన్నంటిన తరుణంలో చికెన్ ధరలు తగ్గటం ఊరటనిచ్చే అంశమే. ప్రస్తుతం కిలో టమాటా రూ. 100 నుంచి 150 పైగా పలుకుతుండగా.. కేజీ టమాటకు బదులుగా అర కేజీ చికెన్ తెచ్చుకొని తినటం బెటర్ అని చాలా మంది భావిస్తున్నారు.కుండా రాజకీయ పరంగా నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్ని టీటీడీ ఛైర్మన్ వైవీ. సుబ్బారెడ్డి మండిపడ్డారు.

### రంగంలోకి సోనియా...

## ప్రతిపక్ష సమావేశానికి మమత హాజరు

(మొదటి పేజీ తరువాయి)
ప్రతినిధిని సమావేశానికి పంపిస్తానని చెప్పారు. ఈసారి సమావేశం నిర్వహణ బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్, మమత బెనర్జీ ఇచ్చిన సమాచారంతో నిరుత్సాహానికి గురైంది. ఆమె గైర్హాజరుపై జరిగే ప్రచారం, పర్యవసానాలను ఊహించింది. ఎలాగైనా సరే మమతను సమావేశానికి రప్పించాలని భావించింది. అంతే ఏకంగా సోనియా గాంధీయే రంగంలోకి దిగారు. నేరుగా మమతకు ఫోన్ చేశారు. ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బతీసేందుకు అధికారపక్షం చేస్తున్న కుట్రలు, తాజాగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లో చోటు చేసుకున్న పరిణామాలు ఉదహరిస్తూ వీలైనంత వరకు హాజరుకావడానికే ప్రయత్నించాలని కోరారు. ఈసారి సమావేశానికి తాను కూడా హాజరవుతానని చెప్పినట్టు తెలిసింది. సోనియా గాంధీయే స్వయంగా ఫోన్ చేసినందున మమత బెనర్జీ కూడా మనసు మార్చుకున్నారని సమాచారం.బెంగళూరులో జరిగే విపక్షాల సమావేశంలో ఈసారి మొత్తం 24 పార్టీలు పాల్గొంటున్నాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. జూన్‌లో బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పాట్నాలో ఏర్పాటు చేసిన ప్రతిపక్షాల తొలి సమావేశానికి 15 పార్టీల నేతలు మాత్రమే హాజరయ్యారు. కాంగ్రెస్ తరఫున ఆ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్య నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఈసారి కాంగ్రెస్ పార్టీయే సమావేశాన్ని నిర్వహిస్తున్నందున ఈ ఇద్దరు నేతలతో పాటు సోనియా గాంధీ కూడా హాజరవుతారని తెలుస్తోంది. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ కూడా పాల్గొననుంది. అయితే ఢిల్లీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ విషయంలో ఆప్, కాంగ్రెస్ పార్టీల మధ్య వాగ్వాదం నెలకొంది. ఆర్డినెన్స్‌ను రాజ్యసభలో ఆమోదించకుండా అడ్డుకోవాలంటే కాంగ్రెస్ వ్యతిరేకించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తోంది. దీనిపై ప్రతిపక్షాల్లో ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదు.బెంగళూరు సమావేశంలో ప్రతిపక్షాలకు సంబంధించి ఉమ్మడి ఎజెండాపై చర్చించనున్నారు. దీంతోపాటు మూడు కార్యవర్గాల ఏర్పాటుపై కూడా సమావేశంలో నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోంది. వివిధ రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల మధ్య పొత్తుకు సంబంధించిన పూర్తి రూపురేఖలను సిద్ధం చేయడమే కార్యవర్గం పని. ఎన్నికల్లో పోటీ చేసే భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థులపై ఎవరిని నిలబెట్టాలి? గెలుపు కోసం ఎలాంటి వ్యూహం అనుసరించాలనేది కార్యవర్గం నిర్ణయిస్తుంది. దేశవ్యాప్తంగా 450 నియోజకవర్గాల్లో బీజేపీని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలన్నీ కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపాలని ఇదివరకటి సమావేశంలోనే నిర్ణయించుకున్నాయి. అయితే ఇదంత ఆషామాషీ వ్యవహారం కాదు. పైకి ఒక వేదికపై చేతులు కలిపి ఐక్యతను చాటే ప్రయత్నం చేస్తున్న ఈ పార్టీలు, వివిధ రాష్ట్రాల్లో రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నాయి. పైగా ఉమ్మడి అభ్యర్థి అనేసరికి ఆయా పార్టీల్లో టికెట్ ఆశించే అభ్యర్థుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. వారిలో సొంత బలం ఉన్న నేతలు తిరుగుబాటు అభ్యర్థిగా స్వతంత్రంగా పోటీలో దిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ ఆయా పార్టీలు అసంతృప్త నేతలను బుజ్జగించినా.. వారు ఎన్నికల్లో సహకరించే అవకాశాలు తగ్గిపోతాయి. ఈ పరిస్థితులను డీల్ చేయడం కోసమే ప్రతిపక్షాలు కార్యవర్గాలను రూపొందించుకోవాలని భావిస్తున్నాయి.

## గులాబీలో అంతా తారకమంత్రం

(మొదటి పేజీ తరువాయి)
జూలై 24న జన్మించారు కేటీఆర్. ఆయన విద్యాభ్యాసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు పూణె, అమెరికాలో కొనసాగింది. తండ్రి క్రియాశీలక రాజకీయాల్లో యాక్టివ్ గా ఉన్నప్పటికీ... కేటీఆర్ మాత్రం ఉన్నత చదువులపైనే దృష్టిపెట్టారు. గుంటూరులో ఇంటర్ పూర్తి చేసిన తారకరామరావు... హైదరాబాద్ నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత పూణెలో ఎమ్మెస్సీ చేయటంతో పాటు న్యూయార్క్ లో ఎంబీఏ చదివారు. కొంతకాలం పాటు ఉద్యోగం చేశారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర సాధన అనే ఏకైక లక్ష్యంతో 2001లో టీఆర్ఎస్ ను ఏర్పాటు చేశారు కేసీఆర్. 2004లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకొన్న కేసీఆర్... తెలంగాణ ఇవ్వటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ సర్కార్ నుంచి బయటికి వచ్చారు. ఎంపీ పదవికి కూడా రాజీనామా చేసి... కరీంనగర్ సీటు నుంచి మరోసారి బరిలో నిలబడ్డారు. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిన ఈ ఉపఎన్నిక..... టీఆర్ఎస్ పార్టీకే అతి పెద్ద సవాల్ మారింది. ఈ టైమ్ లోనే అమెరికా నుంచి వచ్చిన తిరిగి వచ్చేసిన కేటీఆర్.... తండ్రి కేసీఆర్ కు మద్దతుగా క్యాంపెయినింగ్ చేశారు. ఫలితంగా పరోక్షంగా రాజకీయాల్లోకి ఎంట్రీ చేశారు. సొంత పార్టీలోని నేతలతో కూడా పరిచయాలు పెరిగాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అవశ్యకత, తండ్రి కేసీఆర్ చేస్తున్న ఉద్యమానికి ఆకర్షితుడైన కేటీఆర్.... అధికారికంగా పార్టీలోకి వచ్చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనటం షురూ చేశారు. ఆ తర్వాత వచ్చిన 2009 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా పోటీ చేసిన తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు కేటీఆర్.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్ల నియోజకవర్గం నుంచి తొలిసారిగా 2009లో పోటీ చేశారు కేటీఆర్. సమీప ప్రత్యర్థి కేకే మహేందర్ రెడ్డి చేతిలో కేవలం 171 ఓట్ల తేడాతోనే గెలిచారు. అలా అసెంబ్లీ వరకు వచ్చారు కేటీఆర్. ఈ పరిణామం... ఆయన రాజకీయ జీవితంలో కీలక పరిణామం అనే చెప్పొచ్చు. కేసీఆర్ కుమారుడిగా వచ్చిన ఆయన... ఓడిపోతే ప్రజల్లోకి మరోలా సందేశం వెళ్లటంతో పాటు, కేసీఆర్ కు కూడా రాజకీయంగా చాలా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండేదని చెప్పొచ్చు. కట్ చేస్తే.... 14 ఎఫ్ అంశం తెరపైకి రావటం, కేసీఆర్ అమరణ దీక్ష ప్రకటించటంతో మలిదశ ఉద్యమానికి బీజం పడింది. తెలంగాణ అంతా అట్టుడుకుపోయింది. తిరుగులేని శక్తిగా టీఆర్ఎస్ తయారయ్యింది. ఇక కేటీఆర్... పార్టీలో దూకుడు పెంచారు. రాజకీయ ప్రత్యర్థులపై తనదైన శైలిలో మాటలు తుటాలను సంధిస్తూ వచ్చారు. అసెంబ్లీ వేదికగా కూడా అద్భుతమైన ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. అనేక బహిరంగసభల వేదికలతో పాటు.... జేఏసీలు ఏర్పాటు చేసిన అనేక కార్యక్రమాల్లో యాక్టివ్ గా పాల్గొన్నారు. మిలియన్ మార్చ్ తో పాటు రైల్ రోకో, వంటవార్పు వంటి ఉద్యమ కార్యక్రమాల్లో కేటీఆర్ ముందున్నారు. పార్టీలోని నేతలకు కూడా దగ్గరయ్యారు. కేవలం కేటీఆర్ కుమారుడిగానే కాకుండా...సొంతంగా ఇమేజ్ ను క్రియేట్ చేసుకునే వరకు వచ్చారు.ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో చూస్తే.... దాదాపు నేతలంతా తారకమంత్రాన్నే జపిస్తున్నారు. 2018 ఎన్నికల్లో అద్భుత విజయం తర్వాత... పార్టీ పరంగా కేటీఆర్ కు ప్రమోషన్ ఇచ్చారు కేసీఆర్. వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పగించారు. ఫలితంగా పార్టీ మొత్తం ఆయన చేతుల్లోకి వచ్చేసినట్లు అయింది. పార్టీ కార్యక్రమాలన్నీ కూడా ఆయనే పర్యవేక్షిస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న సభలకు కూడా ముఖ్య అతిథిగా హాజరవుతూనే....నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. మరికొద్దిరోజుల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో.... జిల్లాల పర్యటన చేస్తున్న కేటీఆర్... ఓ దశలో ఎమ్మెల్యేల అభ్యర్థులను ఖరారు చేస్తున్న పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్న చర్చ గట్టిగా నడుస్తోంది.వచ్చే ఎన్నికల్లో కూడా గెలుపుపై ధీమాగా ఉన్నారు కేటీఆర్. 90 సీట్లు మావే అంటూ ప్రతిపక్షాలకు సవాల్ విసురుతున్నారు. సిరిసిల్ల అభివృద్ధిపై కేటీఆర్ తన ముద్రను వేశారనే చెప్పొచ్చు. సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు తగ్గేలా చర్యలు తీసుకోవటంలో ప్రభుత్వపరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్న పేరు కేటీఆర్ కు ఉంది. రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఎదగటంతో పాటు... కేసీఆర్ కుమారుడిగా గుర్తింపు పొందటం, మరోసారి బీఆర్ఎస్ గెలిస్తే ఆయనే సీఎం అవుతారన్న చర్చ ఉండటం ఆయనకు కలిసొచ్చే అంశాలు అని చెప్పొచ్చు. తన మాస్ క్లాస్ తో ఆకట్టుకోవటం కేటీఆర్ లో కనిపించే ప్రత్యేకత . ట్విట్టర్ లో తెగ యాక్టివ్ గా ఉండే కేటీఆర్... చాలా మందిగా అండగా, భరోసా నిలిచారు. ఎంతో మంది ప్రాణాలను కూడా కాపాడారు. ఇక కేటీఆర్ ను పలు విషయాల్లో పదే పదే ప్రతిపక్షాలు టార్గెట్ చేస్తుంటాయి. కుటుంబ పాలనలో భాగంగానే కేటీఆర్ ఎంట్రీ అని అంటుంటారు. అసలు తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ ఉన్నాడా అని ప్రశ్నించే పరిస్థితులు కూడా ఉన్నాయి. ఇవేకాకుండా... రాష్ట్రంలో సంచలనం సృష్టించిన డ్రగ్స్ కేసులో కూడా పలువురిని కేటీఆర్ తప్పించారనే ఆరోపణలు ఉన్నాయి. ఇవే కాకుండా.... ఇటీవలే వెలుగు చూసిన పేపర్ లీక్ కేసులో కూడా కేటీఆర్ టార్గెట్ గా ప్రతిపక్ష పార్టీలు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశాయి. ఓ దశలో అంతా ఆయనే నడిపించారన్న చర్చ నడిచింది.

## కేసీఆర్‌పై పోలీసులకు ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)
వరద గండం నుంచి నియోజక వర్గ ప్రజలను గట్టెక్కించేందుకు భద్రాచలం వద్ద వెయ్యి కోట్లతో కరకట్ట నిర్మాణం చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. లోతట్టు కాలనీలు అయినా సుభాష్ నగర్ ముంపు బాధితులకు మరోచోట డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని వాగ్దానం చేశారు. అయితే హామీ ఇచ్చి నేటికి ఏడాది గడుస్తున్నా.. హామీ నెరవేర్చకపోవడం ఎమ్మెల్యే పొదెం వీరయ్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ తరపున భద్రాచలం నియోజకవర్గం నుంచి విజయం సాధించారు.

## వందేభారత్ రైలులో మంటలు

(మొదటి పేజీ తరువాయి)
అందించారు. దీంతో రైలును అక్కడే ఆపేశారు. రైలులో మంటలు చెలరేగడంతో ప్రయాణీకులు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక దళం అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అర్పివేశారు. ఈ ప్రమాదంలో ప్రయాణీకులు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు..

## 29, 30 తేదీల్లో సెలవులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు విద్యాసంస్థలకు సర్కార్ రెండు రోజులు వరుసగా సెలవులు ప్రకటించింది. ఈ మేరకు ముందస్తు సమాచారం ఇస్తూ విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్ని పాఠశాలలు, కళాశాలలకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్ 2 ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో ఈ రెండు రోజుల సెలవులు ప్రకటించింది. రాష్ట్రంలో ఆగస్టు 29, 30 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేసిన విద్యాసంస్థలకు ఆ రెండు రోజుల్లో సర్కార్ సెలవులు ప్రకటించింది.దాదాపు 5.5 లక్షల మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరవుతున్నారు. వీరందరికీ ఆఫ్‌లైన్ విదానంలో పరీక్షలు నిర్వహించాలని కమిషన్ నిర్ణయంచింది. ఐతే ఆయా తేదీల్లో పరీక్ష కేంద్రాలుగా ఉన్న విద్యాసంస్థలు ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నత విద్యామండలి, కళాశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డు, పాఠశాల విద్యాశాఖ అధికారులకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఆదేశించారు.

### జిల్లా ఎస్పీ భాస్కర్ ను కలిసిన

## డిఎస్పీ వెంకటస్వామి

జగిత్యాల- ప్రభాత సూర్యుడు

జగిత్యాల విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ రత్నపురం ప్రకాష్ హైదరాబాద్ పోలీస్ కార్యాలయానికి కు బదిలీ చేస్తూ, ఖమ్మం సీటీసీలో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న వెంకటస్వామిని జగిత్యాలకు బదిలీ చేస్తూ డిజిపీ అంజన్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈమేరకు జగిత్యాల నూతన డీఎస్పీ గా ఎన్. వెంకటస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.

## సంపాదకీయం

# నేరచరిత రాజకీయాలకు ఫుల్ స్టాప్ ఎప్పుడు

క్రైం పాలిటిక్స్?ను మనదేశంలో తప్ప ఇంకెక్కడా మనం చూడం. ఎందుకంటే ఇక్కడ ఎంత ఎక్కువగా డబ్బుంటే అంత ఎక్కువగా ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హత ఉన్నట్లు.నేరాలు చేస్తే ఆ అర్హత ఇంకా పెరిగినట్టుగా ఉంటుంది. అలాంటి వారే ఎమ్మెల్యేలుగా గెలుస్తున్నారు. మంత్రులవుతున్నారు. చివరికి రాష్ట్రాలను కూడా పాలిస్తున్నారు. రౌడీ, గూండా లాంటి బిరుదులు వాళ్ల పదవులకు ఎలాంటి ఆటకం కలిగించవు. గెలుస్తున్న ప్రతి ముగ్గురిలో ఒకరు నేర చరిత్ర కలిగి ఉంటున్నట్టు ఏడిఆర్ సంస్థ రీసెర్చ్?లో వెల్లడయ్యింది. రాజకీయ పార్టీలు కూడా నేర చరిత్ర లేని వారికే టికెట్లు ఇస్తామని చెప్పే ధైర్యం చేయడం లేదు.నేర చరిత్ర ఉన్న రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు దేశానికి పెద్ద ఇబ్బందే. ఇలాంటి వారు అధికారంలో ఉండటం ప్రజాస్వామ్య మూలాలకే పెనుముప్పులాంటిది. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో చట్ట సభలకు నేర చరిత్ర కలిగిన అభ్యర్థులు ఎన్నికయ్యే దౌర్భాగ్య పరిస్థితి నుంచి దేశం ఎప్పుడు బయట పడుతుందో. రాజకీయాల్లో నేరస్తుల ప్రవేశాన్ని కట్టడి చేయడానికి న్యాయ వ్యవస్థ దశాబ్దాలుగా ప్రయత్నం చేస్తూనే ఉంది. అయినా స్వార్థ సంకుచిత రాజకీయ పార్టీలు ఎన్నికల్లో నేర చరిత్ర కలిగిన అభ్యర్థులకు టికెట్లు కేటాయించడంలో పోటీ పడడం వల్ల చట్ట సభలు ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన సాంఘిక, ఆర్థిక, సామాజిక న్యాయం చేకూరని సంకట స్థితి నెలకొంది. ఎన్నికల కమిషన్, సుప్రీం కోర్ట్ చేసిన హెచ్చరికలను, ఆదేశాలను స్వార్థ రాజకీయ పార్టీలు పెడచెవిన పెట్టడం వల్ల రాజకీయాల్లో అవినీతి, బంధుప్రీతి, కులతత్వం, మతతత్వం, ప్రాంతీయతత్వం వేళ్లూనుకొని పోయింది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న ఎమ్మెల్యేల్లో దాదాపు 44 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్(ఏడీఆర్) నివేదిక వెల్లడించింది. రాష్ట్ర అసెంబ్లీలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న వారు పోటీ చేసే సమయంలో సమర్పించిన అఫిడవిట్లను పరిశీలించి ఏడీఆర్, నేషనల్ ఎలక్షన్ వాచ్‌లు ఈ వివరాలను వెల్లడించాయి. 22 రాష్ట్ర అసెంబ్లీలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 4,033 మంది ఎంఎల్ఎలకు గాను 4001 మంది ఎమ్మెల్యేలు సమర్పించిన అఫిడవిట్లను పరిశీలించిన అనంతరం ఈ నివేదికను రూపొందించారు. వీరిలో 1,136 మంది అంటే 28 శాతం మంది తమపై హత్య, హత్యాయత్నం, కిడ్నాపింగ్, మహిళలపై నేరాలు లాంటి తీవ్రమైన క్రిమినల్ కేసులున్నట్లు ప్రకటించింది. కేరళలో మొత్తం 135 మంది ఎమ్మెల్యేలకు గాను.. 95 మందికి నేర చరిత్ర ఉందని, 70 శాతం నేరచరిత ఎమ్మెల్యేలతో ఆ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని నివేదికలు పేర్కొన్నాయి. అలాగే బీహార్‌లోని 242 మంది ఎమ్మెల్యేలలో 161 మంది (67 శాతం), ఢిల్లీలోని 70 మందిలో 44 మంది(63శాతం), మహారాష్ట్రలోని 284 మంది ఎమ్మెల్యేలలో 175 మంది(62 శాతం) తెలంగాణలోని 118 మంది శాసన సభ్యుల్లో 72 మంది(61శాతం), తమిళనాడులో224 మంది ఎమ్మెల్యేలలో 134 మంది(60 శాతం)తమపై క్రిమినల్ కేసులున్నట్లు అఫిడవిట్‌లలో పేర్కొన్నారు. అంతే కాకుండా ఢిల్లీలో 37 మంది (53 శాతం), బీహార్‌లో 122 మంది (50 శాతం) మహారాష్ట్రలో 114 మంది(40 శాతం), జార్ఖండ్‌లో 31మంది(39 శాతం), తెలంగాణలో46 మంది(39శాతం), ఉత్తరప్రదేశ్‌లోని మొత్తం403 మంది ఎమ్మెల్యేలలో 155 మంది (38శాతం)తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులున్నట్లు వెల్లడించడం గమనార్హం. ఇందులో కూడా 114 మంది ఎంఎల్ఎలపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లు కూడాఆ వివరాలు వెల్లడించడం గమనార్హం. 1 14 మందిపై అత్యాచారానికి సంబంధించిన కేసులు కూడా ఉన్నట్లు ఈ నివేదికలో తెలిసింది.పార్టీలవారీగా చూస్తే నేరచరిత ఉన్న ఎమ్మెల్యేల్లో ఎక్కు వ మంది బీజేపీకి చెందినవారని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ పార్టీకి చెందిన 1,356 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్లను పరిశీలించగా 473 మంది(35శాతం)కి నేరచరిత్ర ఉన్న ట్లు తేలిందని, వారిలో 337(25శాతం) మంది సీరియస్ నేరాల్లో నిందితులుగా ఉన్నట్లు పేర్కొంది. 2, 3 స్థానాల్లో కాంగ్రెస్, డీఎంకే పార్టీలుండగా.. వైఎస్సార్‌సీపీ 6, బీఆర్ఎస్ 8 స్థానాల్లో ఉన్నట్లు వివరించింది. 22వ స్థానంలో మజ్లిస్, 26వ స్థానంలో తెలుగుదేశం పార్టీలున్నాయి.ఈ నివేదిక క్రిమినల్ కేసులే కాకుండా ఎమ్మెల్యేల ఆస్తులను కూడా విశ్లేషించింది. రాష్ట్రాల్లోని ఎమ్మెల్యే తలసరి సగటు ఆస్తి రూ.13.63 కోట్లుగా ఉందని పేర్కొంది. అయితే క్రిమినల్ కేసులున్న వారి ఆస్తులు కేసులు లేని వారి సగటు ఆస్తులకన్నా ఎక్కు ఉండడం విశేషం. క్రిమినల్ కేసులు లేని ఎమ్మెల్యేల సగటు ఆస్తి రూ.11.45 కోట్లుగా ఉండగా , కేసులున్న వారి సగటు ఆస్తి రూ.16.36 కోట్లుగా ఉంది. ఇదిలా ఉండగా..కర్ణాటక ఎమ్మెల్యేల సగటు ఆస్తుల విలువ రూ.64.39 కోట్లతో అగ్రస్థానంలో ఉండగా.. రూ.28.24 కోట్ల సగటు ఆస్తులతో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో, రూ.23.51 కోట్లతో మహారాష్ట్ర మూడో స్థానంలో ఉంది. కాగా అతితక్కువ ఆస్తుల విషయంలో రూ.1.54 కోట్లతో త్రిపుర మొదటి స్థానంలో ఉండగా, రూ.2.80 కోట్లతో పశ్చిమ బెంగాల్, రూ.3.15 కోట్లతో కేరళ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. కాగా మొత్తం 4001 మంది ఎమ్మెల్యేల్లో రూ.100 కోట్లకు పైగా ఆస్తులున్న వారు 88 శాతం ఉండడం విశేషం. ఈ విషయంలో కర్నాటక 32 మందితో అగ్రస్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. తెలంగాణ కింది నుంచి మూడో స్థానంలో ఉంది. బిలియనీర్లలో అత్యధికులు కాంగ్రెస్(33 మంది) ఉండగా.. వైసీపీ 8 మందితో మూడో స్థానంలో ఉంది. ఎమ్మెల్యేల్లో అత్యంత ధనికుడిగా కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ (రూ.1,413 కోట్లు) ఉన్నారు.

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

## కుటుంబం పై ఉచ్చు బిగిస్తున్నాం

### బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు

**జగిత్యాల – ప్రభాత సూర్యుడు :** నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం జగిత్యాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం పై ఉచ్చు బిగిస్తున్నామని తెలిపారు. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీనే ఈ మాట చెప్పాక మేము బీఆర్ఎస్‌కు బీ టీమ్ ఎలా అవుతామని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆరెస్‌లోకి వెళ్లకుండా గ్యారంటీ ఇస్తారా? అని అన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా బీఆర్ఎస్‌లో చేరరని ఆయన స్పష్టం చేశారు. 2014, 18లో మూడో వంతు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆరెస్‌లో చేరలేదా? అని నిలదీశారు. జైలుకు బావతో వెళ్లాలని అక్క (కవిత కోరుకుంటున్నట్లు ఉందన్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు మార్పు అధిష్టానం నిర్ణయమని చెప్పారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు కంటే తాను ఎక్కువే సాధించానని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు.

### కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో

# ముద్రించాలని 26న చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేస్తూ జులై 26 చలో ఢిల్లీ పోస్టర్ రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేనేలేదు 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్ప కూలినప్పుడు రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1935 ఏప్రిల్ ఒకటిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అంటే దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ అంశంపై రాజ్యసభ సభ్యులను పార్లమెంటు సభ్యులను కూడగట్టి పార్లమెంట్లో కొట్లాడుతానని అన్నారు. కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి పాలన చేస్తున్న ప్రజా ప్రతినిధులారా పార్లమెంటులో ఈ అంశంపై మాట్లాడకపోతే ప్రజా ప్రతినిధులపై ప్రజాపూరు తప్పదని హెచ్చరి ంచారు జులై 26న ఢిల్లీ వెళ్దాం రండి కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించేంతవరకు యుద్ధం చేద్దాం రండి ఢిల్లీలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ శ్రీ కృష్ణ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారులు ఆళ్ల రామకృష్ణ కొల్లి నాగేశ్వరరావు జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఎరుకల మహేందర్ గౌడ్ ఇడపాక సురేష్ నర్రా ప్రవీణ్ కోడిదల నరేష్ జేరిపోతుల ప్రశాంత్ ఘనపురం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్... గాంధీభవన్ లో గాడ్సే

**హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు :**

తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ఐదు దశాబ్దాల పాటు రైతులకు సాగునీరు, ఎరువులు ఇవ్వకుండా, ప్రాజెక్టులు నిర్మించకుండా రాష్ట్రాన్ని అధోగతి పట్టించిన పార్టీ కాంగ్రెస్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ తండ్రి సంతాప సభకు హాజరైన కేటీఆర్ నివాళులు అర్పించారు. అనంతరం జగిత్యాల జిల్లాలో పర్యటించారు. ఈక్రమంలోనే ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నివాసానికి వెళ్లారు. అక్కడ మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా.. బీఆర్ఎస్ కార్యాచరణను వివరించారు. పది రోజుల పాటు రైతు వేదికల వద్ద రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశాల్లో మూడు పంటలు కావాలో, మూడు గంటల కరెంటు కావాలో రైతులే తీర్మానం చేస్తారని చెప్పారు. అలాగే టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు కుటుంబాలన్నింటినీ రాచి రంపాన పెట్టిన కాంగ్రెస్ పార్టీ.. మరోసారి బాహాటంగా నిస్సిగ్గుగా, నిర్లజ్జగా, తన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి మాటల్లో రైతుల పట్ల వారికున్న అవగాహన లేమిని కుండ బద్ధలు కొట్టినట్లు మరోసారి బయట పెట్టారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎడ్లు తెల్వదు, వడ్లు తెల్వదంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి క్లబ్బులు, పబ్బులు మాత్రమే తెలుసంటూ ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ కార్యకర్త అని ఆయన ఏనాడైనా మోదీని ప్రశ్నించడం చూశామా అంటూ విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో రైతులను ఆ పార్టీ రాబందుల్లా పీక్కు తిందని మండిపడ్డారు. తెలంగాణ వ్యవసాయ విధానాన్ని పక్క రాష్ట్రాలు కూడా మెచ్చుకుంటున్నాయని గుర్తు చేశారు.80 వేల కోట్ల రూపాయలతో చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల స్కామ్ ఎలా జరిగిందో కాంగ్రెస్ పార్టీ నేతలే చెప్పాలని అన్నారు. అలాగే అప్పుడు అధికారంలో ఉంది వైఎస్ఆర్ కాంగ్రెస్ కాదని.. చంద్రబాబు కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని జగన్ ఆంధ్రకు తీసుకెళ్లారని విమర్శించారు. చంద్రబాబు కనుసైగల్లో తెలంగాణ కాంగ్రెస్ ఉందన్నారు. రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన కార్యకర్త అని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పూర్వాశ్రమం అంతా ఆర్ఎస్ఎస్ దేనంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలో రేవంత్ రెడ్డి సిద్ధహస్తుడని అన్నారు. రేవంత్ రెడ్డి గాంధీ భవన్ లో ఉన్న గాడ్సే అంటూ కామెంట్లు చేశారు. అలాగే ఆయన కుమారుడు హిమాన్షు చేసిన వ్యాఖ్యలపై కూడా మంత్రి కేటీఆర్ స్పందించారు. హిమాన్షు మాట్లాడిన మాటల్లో తప్పేం లేదని ప్రతి పాఠశాలను కేసీఆర్ సర్కారే బాగు చేస్తుందని వివరించారు.

## "పల్లెవెలుగు టౌన్ బస్ పాస్"కు శ్రీకారం

**10 కిలోమీటర్ల పరిధికి నెలకు రూ.800**

**5 కిలోమీటర్ల పరిధికి రూ.500గా ధర ఖరారు**

**ఈ నెల 18 నుంచి అందుబాటులోకి రానున్న టౌన్ బస్ పాస్**



**హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు :** ప్రయాణికుల ఆర్థిక భారం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా "పల్లెవెలుగు టౌన్ బస్ పాస్"కు శ్రీకారం చుట్టింది. మొదటగా కరీంనగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో తిరిగే పల్లె వెలుగు బస్సుల్లో ఈ పాస్‌ను అమలు చేయాలని సంస్థ నిర్ణయించింది. ఈ టౌన్ పాస్‌తో ప్రయాణికులు కరీంనగర్, మహబూబ్ నగర్‌లో 10 కిలో మీటర్లు, నిజామాబాద్, నల్లగొండలో 5 కిలోమీటర్ల పరిధిలో అపరిమిత ప్రయాణం చేయొచ్చు. 10 కిలోమీటర్ల పరిధికి నెలకు రూ.800, ఇక 5 కిలోమీటర్ల పరిధికి రూ.500గా "పల్లె వెలుగు టౌన్ బస్ పాస్" ధరను సంస్థ ఖరారు చేసింది. ఇప్పటికే హైదరాబాద్, వరంగల్‌లో జనరల్ బస్ పాస్ అందుబాటులో ఉంది. ఆ బస్ పాస్‌ను జిల్లా కేంద్రాల్లోనూ అమలు చేయాలని ప్రయాణికుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు కొత్తగా "పల్లెవెలుగు టౌన్ బస్ పాస్"ను సంస్థ తెచ్చింది.హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం "పల్లె వెలుగు టౌన్ బస్ పాస్" పోస్టర్లను సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండీ, వీసీ సజ్జనార్ ఆవిష్కరించారు. ఈ కొత్త టౌన్ పాస్ ఈ నెల 18 (మంగళవారం) నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం



**మేడ్చల్ – ప్రభాత సూర్యుడు :** ఒక లారీ బొలెరో కారు డి కొని ముగ్గురు మరణించిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు పై చోటుచేసుకుంది. ఓఆర్ఆర్ పెట్రోలింగ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ నుండి కీసర వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి డివైడర్ పైనుండి ఎగిరి ఎదురుగా వస్తున్న బొలెరో కారును డి కొట్టడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికకడే మృతి చందరు. బొలెరో కారులో ముగ్గురు వ్యక్తులు ఉండగా అందులో ఇద్దరు మరణించారు ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి.లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులలో ఒకరు మృతి చందగా మరోకరికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల సమాచారం మేరేకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని క్షతగాత్రులను అంబులెన్సు లో ఆసుపత్రికి తరలించారు.

## సెప్టెంబర్ లో టెట్ పరీక్ష

**హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు :** తెలంగాణలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కోసం నిరుద్యోగులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. .అయితే డీఎస్సీపై ఇప్పటి వరకు మాత్రం ఎలాంటి అప్డేట్ అయితే లేదు. గతేడాది విద్యాశాఖ టెట్ పరీక్షను నిర్వహించింది.ఆ వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇస్తుందని నిరుద్యోగులు అంతా భావించారు. కానీ ఇప్పటి వరకు ప్రకటన మాత్రం జారీ కాలేదు. ఇప్పటికే టెట్ పరీక్ష నిర్వహించి ఏడాది పూర్తి అయిపోయింది.. ఈ నేపథ్యంలో తా?జాగా విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.త్వరలోనే టెట్ పరీక్ష నిర్వహించేందుకు రెడీ అవుతుంది.. ఇందుకు తెలంగాణ మంత్రివర్గ ఉప సంఘం కూడా ఆమోదముద్ర వేసింది. పరీక్ష నిర్వహణకు సంబంధించి కూడా విద్యాశాఖ కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తుంది.టెట్ పరీక్ష నిర్వహణకు సుమారు వంద రోజులకు పైగా సమయం పడుతుందని విద్యాశాఖ అధికారులు అంచనా వేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ జారీ, దరఖాస్తుల స్వీకరణ మరియు ఇతర ప్రక్రియలు కలిపి పరీక్ష రోజుకు మొత్తం 80 రోజులు సమయం పడుతుందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఫలితాల వెల్లడికి దాదాపు 20 రోజులకు పైగా సమయం పట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నట్లు సమాచారం. మొత్తంగా కలిపి వంద రోజుల సమయం పడుతుందని వారు అంచనా వేశారు. గతేడాది మార్చి 24న టెట్ నోటిఫికేషన్ జారీ చేయగా పరీక్షను జూన్ 27న నిర్వహించిన విషయం తెలిసిందే. తాజా అంచనాల ప్రకారం చూస్తే.. సెప్టెంబర్ మాసంలో టెట్ పరీక్షను నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారంకొత్తగాడీఈడీ, బీఈడీ ఉత్తీర్ణులైన వారు 20వేలకు పైగా నే ఉన్నారు. గత కొంతకాలంగా మరో టెట్ నిర్వహించిన తర్వాతే డీఎస్సీ పరీక్షను జరపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈసారి నిర్వహించబోయే పరీక్షకు కూడా దాదాపు 3 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా ఉందని తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఉపసంఘం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం

## అలయన్స్ క్లబ్ న్యాయవాదులకు సన్మానం



**కోరుట్ల – ప్రభాత సూర్యుడు :** న్యాయవాద వృత్తి తోపాటు సామాజిక సేవ రంగంలో అలయన్స్ క్లబ్ ద్వారా సేవలను అందిస్తున్న న్యాయవాదులు అలై. కటుకం రాజేంద్రప్రసాద్, అలై. ఐత సంధ్య, అలై. గోనె రాజేష్ ఖన్నా లను అలయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ప్రపంచ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలయన్స్ క్లబ్ కోరుట్ల ద్వారా గత పది సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొనడం వృత్తి రీత్యా న్యాయవాదులైనప్పటికీ ప్రవృత్తి సామాజిక సేవగా ముందుకు రావడం అభినందనీయమని జిల్లా గవర్నర్లు అలై .కటుకం సురేందర్, అలై .కైలాస నాగేశ్వర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు అలై పాటిల్ ధరందీప్ ,సెక్రటరీ గోనె శ్రీహరి, అలై .కటుకం మల్లికార్జున్, క్లబ్ ప్రతినిధులు, అలై .చింతకింది ప్రదీప్, కటుకం రాజశేఖర్ ,మహిళా క్లబ్ సభ్యులు సురేఖ, కళ్యాణి దేవిశ్రీ, పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో
# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల పతకాల పంట



**పెద్దపల్లి - ప్రభాత సూర్యుడు :** జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు పతకాల పంట పండించారు. ఈ నెల 15, 16 వ తేదీల్లో హైదరాబాద్ లోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థులు అండర్-14 విభాగంలో పోటీ పడి పలు పతకాలు సాధించారు. పానుగంటి అశ్విత్ (గోల్డ్ మెడల్), కొయ్యడ గౌతమ్ (సిల్వర్ మెడల్), అమృతేశ్వర్, ఎ. నవదీప్, ఎం. మన్విత్ రెడ్డి లు కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఆధునిక సమాజంలో ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాల్సి న అవసరం ఉన్నదని, అందుకే మా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్న ట్లు చెప్పారు. అనంతరం పతకాలు సాధించి పాఠశాలకు వన్నె తెచ్చిన విద్యార్థులను, కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, పిఇటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సెంటిమెంట్ ఆలయంలో దొంగల హల్ చల్

**సిద్దిపేట - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావుకు సెంటిమెంట్ అయిన ఆలయంలో దొంగలు బీభత్సం సృష్టించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం కొనాయిపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి దొంగలు పడ్డారు. గుడిలోని హుండీని ఎత్తుకెళ్లారు. కేసీఆర్కు ఈ ఆలయం అత్యంత ఇష్టమైనది. గతంలో ఏ ఎన్నికల్లో పోటీ చేసినా ముందు నామినేషన్ పత్రాలను ఈ ఆలయంలో పెట్టి పూజలు చేసి, ఆ తర్వాతే నామినేషన్ దాఖలు చేసేవారు. తెలంగాణ ఉద్యమం మొదలు పెట్టినప్పుడు కూడా ముందు ఇక్కడికి వచ్చి పూజలు చేసి వెళ్లారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత కేసీఆర్ పలుమార్లు ఈ ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. మంత్రి హరీశ్ రావుకూ ఈ ఆలయం అత్యంత సెంటిమెంట్. ప్రతి ఎన్నికలప్పుడు ఇక్కడ నామినేషన్ పత్రాలకు పూజలు చేయించడాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఆలయంలో దొంగలు పడటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన ఆలయానికి చేరుకున్నారు. దొంగలు మరికొన్ని ఆలయాల్లో కూడా చోరీ చేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంకా ఆచూకి తెలియని బీజేపీ నేత మిస్సింగ్ కేసు




**మేడ్చల్ - ప్రభాత సూర్యుడు :** గత ఐదు రోజుల క్రితం అల్వాల్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద కనిపించకుండా పోయిన ముక్కెర తిరుపతిరెడ్డి కేసు ఇంకా దర్యాప్తు దశలోనే వుంది. ఇంకా ఆచూకీ లభ్యం కాలేదని తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు సరైన విచారణ జరపడం లేదని ఆచూకీ తెలుపడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు. ఘట్కేసర్ లో ఆటో ఎక్కినట్లు సి సి కెమెరాల్లో గుర్తించి అతనితో పాటు వున్నల కృష్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కాని ఇప్పటి వరకు తన భర్త సమాచారం అందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని తిరుపతి రెడ్డి భార్య సుజాత అన్నారు. తన భర్తకు సంబంధించిన సమాచారాన్ని అందించాలి. లేనిపక్షంలో పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యకు పాల్పడుతానని ఆమె అన్నారు.

# పొంగులేటికి నా పూర్తి మద్దతు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** పార్టీలో అందరితో కలిసి పనిచేయాలనే ఆలోచనతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారుని కాంగ్రెస్ నేత వి హనుమంతరావు అన్నారు. ఆయనకు ప్రచార కమిటీ కో చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషం. కేసీఆర్ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను మరిచారు. అందుకే పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేసీఆర్ ను విడిచి కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో నా పూర్తి మద్దతు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఉంటుంది. రాష్ట్రంలో మార్పు ఖాయం. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లతామని అన్నారు.

## సమస్యల పరిష్కారానికి
# కృషి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :** ధరణి కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యను పరిష్క రించేందుకు కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు..ధరణి పోర్టల్ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ల సంబంధిత సమస్యలపై విధులు నిర్వహించడానికి నియమించిన కంప్యూటర్ ఆపరేటర్లు తమ సమస్యను పరిష్కరించాలని సోమవారం జగిత్యాల ధరణి టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలసి ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినతి పత్రాన్ని పూర్తిగా చదివి ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జగిత్యాల అధ్యక్షులు చీటి అభిలాష్ రావు, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నగనూరి హరీష్, కార్యవర్గ సభ్యులు, కంప్యూటర్ఆపరేటర్లు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకుంటున్న వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్**



**కోరుట్ల -ప్రభాత సూర్యుడు :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రైతులకు ఉచిత కరెంటు తోపాటు పెట్టుబడి కొరకు పదివేల రూపాయలు రైతు బీమా ప్రవేశపెట్టి ఆదుకుంటున్న వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అనిబీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్. కల్వకుంట్ల సంజయ్ ఆన్నారు.. నియోజకవర్గం లోనిఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జరిగిన రైతు సదస్సులో ముఖ్య అతిథిగాబీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడుడాక్టర్. కల్వకుంట్ల సంజయ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ఐదు దశాబ్దాల పాలనలో వ్యవసాయాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి, రైతులను గోసపెట్టిన కాంగ్రెస్ పార్టీ., ఇప్పటికీ అదే పనిచేస్తున్నదని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిస్సిగ్గుగా, నిర్లజ్జగా మాట్లాడిన మాటలు వ్యవసాయంపై కాంగ్రెస్ నేతల అవగాహన లేమికి నిదర్శనమని మండిపడ్డారు.. ఐదు దశాబ్దాలపాటు కాంగ్రెస్ పార్టీ కరెంటు, ఎరువులు, నీళ్లు ఇవ్వకుండా, ప్రాజెక్టులు కట్టకుండా, చెరువులు బాగుచేయకుండా వ్యవసాయాన్ని అధోగతి పాలు చేసి, రైతన్నల ఆత్మహత్యలకు కారణమైందని ధ్వజమెత్తారు. ఇప్పుడిప్పుడే కుదటపడుతున్న తెలంగాణ రైతుల కడుపులు కొట్టేవిధంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ఆన్నారు.. రైతులకు మూడు గంటల కరెంట్ చాలన్న వ్యాఖ్యలపై రైతులకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరెంటు పరిస్థితులపై రైతులు గుండెలపై చేతులు వేసుకొని ఆత్మపరిశీల చేసుకోవాలని కోరారు. ఆరు గంటలపాటు కరెంట్ ఇస్తానన్న కాంగ్రెస్, ఏనాడైనా మూడుగంటల పాటైనా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. నాడు నాట్లు వేసే కాలం వచ్చిందంటే ఎరువుల దుకాణాల ముందు చెప్పుల వరుసలు, విత్తనాల దుకాణాల ముందు క్యూలైన్లు ఉండేవి కావా అని ప్రశ్నించారు. ఎండకాలం వచ్చిందంటే ఎండిన పంటలు, సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు నిత్యకృత్యమయ్యేవని 2014 తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఒకవైపు సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయతో చెరువులను బాగుచేస్తూనే.. మరోవైపు రైతుబంధు వంటి విప్లవాత్మక పథకాలు అమలు చేశామని డాక్టర్ సంజయ్ వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. సంజయ్ తోపాటు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చీటి వెంకటరావు, ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్, జెడ్పిటిసి భారతి రమేష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, మండల రైతు అధ్యక్షులు సుగుణాకర్ రావు,వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి,ఇబ్రహీంపట్నం సర్పంచ్ నేమురి లత సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం మండల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దేశం అభివృద్ధి పథంలో
# పయనించాలంటే చిన్న రాష్ట్రాల ద్వారనే సాధ్యం

**హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ జి.యతి రాజులు**




**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** భారత దేశ ప్రగతికి అభివృద్ధికి పరిపాలన సాలభంగా చిన్న రాష్ట్రాలతోనే సాధ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారతదేశంలోన పెద్ద రాష్ట్రాలయిన ఉత్తర్ ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలు వాటి రాజకీయబలంతో దేశంలోని వనరులను ఎక్కువ భాగం వినియోగించుకోచున్నవిసహాయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసారు. బాషాప్రయుక్త రాస్త్రాలనుంచి పరిపాలన సౌలభ్య రాష్ట్రాల ముందుకు మార్గం అనే అంశం పై హైదరాబాద్ లో సెమినార్ జరిగింది. ఈ సెమినార్ లో హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ జి యతి రాజులు, డాక్టర్ సంజీవ్ చోప్రా రిటైర్డ్ ఐఏఎస్, రాయలసీమ విమోచన సమితి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కేకే గోయల్ రిటైర్డ్ ఐఏఎస్, బిపి ఆచార్య రిటైర్డ్ ఐఏఎస్, సంతోష్ మెహర రిటైర్డ్ ఐఎఇస్, సంఘటిత సమితి బొజ్జ దశరథ రామ్ రెడ్డి, నాచప్ప ల్యాండ్ కర్ణాటక బొంగు ప్రసాద్, కమలేష్ జా ఫెడరేషన్ ఫర్ న్యూ స్టేట్స్ న్యూఢిల్లీ ,జ్యోతి సేతివ, రాకేష్ విశ్వకర్మ ప్రెసిడెంట్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా జస్టిస్ జి యతి రాజులు కీలకోపన్యాసం చేస్తూ పెద్ద రాష్ట్రాల పెత్తనం దేశం మీద బాగా కనబడుతుందన్నారు. ప్రాంతీయ అసమానతలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని, రాష్ట్రాల ప్రజల సంఖ్యతో ఈ ఆసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. రాష్ట్రాల విభజన వలన తెలంగాణ, ఝార్ఖండ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలు ఎంతో గొప్ప అభివృద్ధి సాదించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయన్నారు. చిన్న రాష్ట్రాల వలన మేలు జరుగతామే కాకుండా మంచి పరిచయం, అత్యంత ప్రజాస్వాంబిక విలువలు కలిగి ఉండటం, మంచి పరిపాలన ప్రాంతీయ అసమానతలు రూపుమాపి పోతాయన్నారు. వెంటనే భారతదేశంలో మరో 19 రాష్ట్రాలు చేయాలని దాంట్లో 47 రాష్ట్రాల్లో ఆరు కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్వతోముకాభివృద్ధి చెందుతాయన్నారు. తెలంగాణ, చత్తీస్గడ్ రాష్ట్రాలు విభజన తర్వాత ఎంతో ఆర్థిక అభివృద్ధి అన్ని రంగాలలో ఎంతో చూపించడం అందరికీ తెలిసిన విషయమే నన్నారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు మెట్ట రామారావు ఐ ఐ ఆర్ ఎస్ రిటైర్డ్, ఆళ్ల రామకృష్ణ చీఫ్ ఇంజనీర్ రిటైర్, నగేష్ భూషణ్ సోషల్ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులతో రాజకీయం చేయడం ఇకనైనా మానుకోండి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల -ప్రభాత సూర్యుడు :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులతో రాజకీయం చేయడం ఇకనైనా మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. సోమవారం పట్టణంలోని తన స్వగృహం జువ్వాడి భవన్‌లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో కృష్ణారావు మాట్లాడుతూ ఇటీవల అమెరికా పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ లోని రైతాంగానికి అందించే ఉచిత విద్యుత్తు గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పేరుతో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పి మిగతా విద్యుత్తును పక్కదారి మళ్లించి వేలాది కోట్ల రూపాయల దుర్వినియోగానికి అవినీతి కుంభ కోణానికి పాల్పడుతున్నారని రైతులకు సరిపడా విద్యుత్ ఇవ్వాలని ఆన్నారు. తెలంగాణ ప్రాంతంలో సన్న చిన్నకర రైతులే ఎక్కువ మంది ఉన్నారని 90% రైతులు మూడు నుంచి నాలుగు ఎకరాలు భూమి ఉన్నారని కావున 8 గంటల విద్యుత్ సరిపోతుందని మిగతా 16 గంటల విద్యుత్ లో కుంభకోణం జరుగుతున్నదని రేవంత్ రెడ్డి చెప్పారని కానీ రేవంత్ రెడ్డి వాఖ్యాన్ని వక్రీకరిస్తూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇవ్వద్దంటుందని తాము మాత్రం 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ రైట్స్ ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉచిత విద్యుత్ రైతులకు అందిస్తుందని నాణ్యమైన విద్యుత్ అందిస్తుందని అన్నారు. 16 గంటల విద్యుత్ కుంభకోణంలో సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఇందులో జరిగిన అవినీతిని బయటకు తీయాలని కృష్ణారావు డిమాండ్ చేశారు.. ఇప్పటి వరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇవ్వలేదని 2018 జరిగిన శాసనసభ ఎన్నికల్లో మంత్రి కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో సొంత జాగాలో ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరికి 5 లక్షల రూపాయలు ఇచ్చారో ఒక పేరైనా చెప్పగలరా కేటీఆర్ కనీసం ఒక్కటంటే ఒక్క ఇంటికి కూడా మీరు ఐదు లక్షల రూపాయలు ఇవ్వలేదని ఆన్నారు. అలాగే ఎన్నికల హామీలు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి ఈరోజు వరకు ఎందుకు రుణమాఫీ చేయలేదని అన్నారు. కోరుట నియోజ కవర్గంలోని మల్లాపూర్ మండల ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసినటువంటి నిజాం చెక్కర కర్మాగారాన్ని పూర్తిగా మూసివేయించిన ఘనత మీద అని ఇప్పటివరకు ఆ ఫ్యాక్టరీని ఎందుకు తెరిపించలేదని బహిరంగంగా ప్రజలకు చెప్పే ధైర్యం ఉందా కేటీఆర్ అని ప్రశ్నించారు.

నిరుద్యోగులకు భృతి ఇవ్వలేదని ముఖ్యంగా తెలంగాణ రైతాంగాన్ని అన్ని విధాల అష్టకష్టలపాలు చేస్తున్నారని రైతులు పండించిన ధాన్యం సేకరణ సమయంలో రైస్ మిల్లర్లు క్వింటాలకు 8 కిలోల ధాన్యాన్ని కోత విధించారని ఆరోజు దాన్ని ఎందుకు అడ్డుకోలేరని ఈ రోజైనా తెలంగాణ ప్రాంత రైతాంగాన్ని ధాన్యం విషయంలో 8 కిలోల కోత ఎందుకు విధించాలని ఏ రైస్ మిల్లర్ పై చర్య తీసుకున్నారో బహిరంగంగా చెప్పగలరా కేటీఆర్ అని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. బషీర్బాగ్ కాల్పుల సంఘటనలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో మీ తండ్రి కెసిఆర్ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రభుత్వంలో భాగంగా ఉండి ఆ కాల్పుల సంఘటన జరుగు తుందని తెలిసి ఉండి కూడా ఎందుకు అడ్డుకోలేదని పైగా అప్పటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తారక రామారావు పేరును నీకు తారక రామారావు అని పెట్టుకున్నారని ఆంధ్ర నాయకుల పట్ల ఇంతటి స్వామి భక్తీ ఉన్న వ్యక్తి ఇప్పుడున్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో ఎవరికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయిని ఎవరు వ్యాపార భాగస్వాములు అనేది తెలంగాణ ప్రాంత ప్రజానీకానికి తెలుసు అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం త్వరలోనే గద్దె దిగుతుందని రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రాంత ప్రజలు సరైన తీర్పు ఇస్తారని జవ్వాడి కృష్ణారావు అన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎంఏ నయిం, ప్రధాన కార్యదర్శి తుపాకుల బాజన్న, కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్, మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ హఫీజ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, జాగిలం భాస్కర్, చిలువేరి విజయ్, నజీముద్దీన్ ,జబ్బార్ బారి, వాసం అజయ్, దాసరి నవీన్, కంబ సురేష్ ,ఇర్షాద్ అలీ, యాదగిరి ఇద్దయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215